జాతీయ న్యాయ సేవాధికార సంస్థ
మరియు
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ, హైదరాబాద్
సమన్వయంతో

సురక్షిత బాల్యం అభియాన్
మన పిల్లల రక్షణ - మన బాధ్యత



సురక్షిత పిల్లలు... శక్తిపంతమైన భవిష్యత్తు!

ప్రతి పిల్లవాడికి సురక్షితమైన బాల్యం హక్కు. పిల్లలకు అవగాహన, కుటుంబానికి బలం, సమాజానికి భద్రత కల్పించడమే సురక్షిత బాల్యం అభియాస్ లక్ష్యం.
న్యాయ సేవలు అందరికీ – ముఖ్యంగా పిల్లల కోసం.

మంచి స్పర్శ (Good Touch)

మనకు ప్రేమ, ఆప్యాయత, భద్రత కలిగించే, మన సమ్మతిని గౌరవించే స్పర్శను మంచి స్పర్శ అంటారు.

ఉదాహరణలు:

- తల్లిదండ్రులు ప్రేమగా కౌగిలించుకోవడం.
- ప్రమాదం జరిగినప్పుడు సహాయం చేయడానికి చేయ పట్టుకోవడం.
- వైద్యులు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సమక్షంలో, అవసరమైన వైద్య పరిక్షలు చేయడం.
- మనకు ఇబ్బంది కలగకుండా, మన వ్యక్తిగత హద్దులను గౌరవిస్తూ చుబించే అప్యాయత.



ప్రేమతో కూడిన స్పర్శ - మంచి స్పర్శ

చెడు స్పర్శ (Bad Touch)

మనకు భయం, అసౌకర్యం లేదా బాధ కలిగించే, ముఖ్యంగా మన శరీరంలోని వ్యక్తిగత భాగాలను అనుమతి లేకుండా తాకడం లేదా తప్పుడు బలవంతం చేయడాన్ని చెడు స్పర్శ అంటారు.

ఉదాహరణలు:

- మనకు ఇష్టం లేకుండా ఎవరైనా తాకడం లేదా కౌగిలించుకోవడం.
- ఇతరులు మన శరీరంలోని వ్యక్షిగత భాగాలను అనుచితంగా తాకడం.
- ఇతరులు తమ వ్యక్షిగత భాగాలను చూపించడం లేదా పిల్లలను అలా చేయమని అడగడం.
- రహస్యంగా ఉంచ్చాలని చెప్పి, అనుచితంగా తాకడం లేదా ఫోటోలు, వీడియోలు తీయడం.



చెడు స్పర్శను సహించోద్దు

పిల్లలు గుర్తుంచుకోవాల్సిన 5 ముఖ్యమైన విషయాలు

1. నా శరీరం నాది — దానిపై నాకు హక్కు ఉంది.
2. నాకు ఇబ్బంది కలిగించే స్పర్శను నిరాకరించే హక్కు నాకు ఉంది.
3. అలాంటిది ఏదైనా జరిగితే "వద్దు!" అని గట్టిగా చెప్పి, అక్కడి నుంచి దూరంగా వెళ్లాలి.
4. వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దవారికి చెప్పాలి.
5. ఎవరైనా బెదిరించినా, రహస్యంగా ఉంచమన్నా, చెడు స్పర్శను భరించకూడదు. ఇది పిల్లల తప్పు కాదు.

ముఖ్యమైన విషయం:
ఒక వ్యక్తి పరిచయస్థుడైనా, బంధువైన్నా, అధికారంలో ఉన్నవారైనా వాది ప్రవర్తన సురక్షితంగా ఉండాలి. స్పర్శ మంచిదా చెడ్డదా అనేది కేవలం ఎవరు తాకుతూనాడు అనే దానిపై కాకుండా, ఆ స్పర్శ స్వభావం, సందర్భం, పిల్లల భద్రత మరియు వ్యక్షిగత హద్దులపై అధారపడి ఉంటుంది.

Elite Action Group for Drug Law Enforcement (EAGLE) Force, Hyderabad

జాగ్రత్తగా ఉండండి...
సురక్షితంగా ఉండండి...



పిల్లల రక్షణ - సమాజాభివృద్ధి

"నా శరీరం నాది — నా భద్రత నా హక్కు.
చెడు స్పర్శను సహించను, భయపడను,
తప్పకుండా నమ్మకమైన పెద్దవారికి చెబుతాను."

CHILDLINE 1098
పిల్లల కోసం 24x7 సహాయం

జాతీయ న్యాయ సేవా సంస్థ (NALSA) | తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (TSLSA), హైదరాబాద్